Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# మట్టి మాటల మూలాన్వేషణ

**రావిపాటి శివయ్య**
**జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నతపాఠశాల, చిలమత్తూరు.శ్రీ సత్యసాయి జిల్లా**

భాష అనేది కేవలం భావ వినిమయ సాధనం మాత్రమే కాదు, అది ఒక జాతి చరిత్రకు, సంస్కృతికి సజీవ సాక్ష్యం. రాయలసీమ ముఖద్వారమైన అనంతపురం జిల్లా మాండలికం ఒక విలక్షణమైన అల్లిక. కన్నడ భాషా సంపర్కంలోని మాధుర్యం, విజయనగర సామ్రాజ్య కాలం నాటి రాజసపు పలుకులు, కరువుతో పోరాడే రైతు గుండెలోని పౌరుషం. ఈ మూడింటి కలయికే అనంతపురం యాస. చాలా కాలం పాటు ఈ యాసను కేవలం “పల్లెటూరి భాష”గానో లేదా సినిమాల్లో హాస్యానికో పరిమితం చేశారు. కానీ, ఈ యాస వెనుక వేల ఏళ్ళ శాసన చరిత్ర ఉంది. ధర్మవరం నేతగాడి మగ్గపు సడిలో, కదిరి సామి కీర్తనల్లో, తాడిపత్రి రైతుల చెమట చుక్కల్లో దాగిన భాషా వైవిధ్యాన్ని అక్షరబద్ధం చేయాలనే తపన ఇది. ఇది కేవలం పదాల కుప్ప కాదు, అనంతపురం ఆత్మగౌరవ ప్రకటన.

**1. అనంతపురం మాండలిక మూలాలు – శాసన భాషా విశ్లేషణ :**

అనంతపురం జిల్లా కేవలం రాళ్ళ సీమ మాత్రమే కాదు, తెలుగు భాషా పరిణామ క్రమాన్ని భద్రపరిచిన శిలాశాసనాల గని. ఈ అధ్యాయం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో లభించిన శాసనాల ఆధారంగా నేటి మాండలిక పదాల పుట్టుకను వివరిస్తుంది.

ఆకలి, ఆచార వ్యవహారాలు, భావోద్వేగాలు, జీవన విధానం, కళాచైతన్యాన్ని స్థూలంగా సంస్కృతి అంటారు. సంస్కృతి యొక్క అత్యున్నత దశనే నాగరికత అంటారు. నాగరిక సాంస్కృతిక అభివృద్ధి భాష ద్వారా సంస్కృతి, సంస్కృతి ద్వారా భాష పరిపుష్టమవుతాయి. భాషంటే మూడు అక్షరాలు ఆరు పదాలు కాదు ఒక ప్రాదేశిక సాంస్కృతిక వ్యక్తీకరణ. మొత్తం సాహిత్య చరిత్రలోనే ఒక ప్రాంత మాండలికానికి ఆస్థాన గౌరవం లభించినది రాయలసీమలోనే. ఆ గౌరవాన్ని తీసుకువచ్చిన మహానుభావుడు అన్నమయ్య అయితే ఆ రోజుల్లో కూడా సామాన్యుల వాడుక భాషకు ఆస్థానాల్లో ఆదరణ చాలా తక్కువ.

కృష్ణ రాయల పండిత అష్టదిగ్గజ కవులలో తాళ్లపాక కవులు లేరు జానపద కవులు లేరు ఆ తర్వాత పోతులూరి వీరబ్రహ్మాం, వేమన, యాగంటి లక్ష్మయ్య వంటి వారు అన్నమయ్య వాడుక భాష వారసత్వాన్ని కొనసాగించారు. కనీసం రెండు వేల సంవత్సరాలుగా తెలుగు మాతృభాషగా కలిగిన పాలకుల కిందనే రాయలసీమ ఉంది. ఆ తరువాత కాలంలో కుతుబ్షాహీ నిజాం శాఖల పాలన కిందకు వచ్చినప్పటికీ రాయలసీమ భాష మీద పర్షియా, టర్కీ భాషల ప్రభావం తక్కువ కారణం పాలకుల పాలనా కేంద్రం రాయలసీమ కాదు కాబట్టి మధ్యంతర తెలంగాణల మీద ఉత్తర భారతదేశం నుండి ఆర్య భాషల దాడులు జరిగేవి కానీ రాయలసీమ మీద ఈ దాడుల ప్రభావం తక్కువ. రాయలసీమకున్న ప్రత్యేకమైన భౌగోళిక నిర్మాణం కూడా ఈ మాండలికం విభిన్నంగా రూపొందడానికి మరొక కారణం తమిళ దేశ సరిహద్దు నుండి తుంగభద్ర తీరం వరకు ఉన్న

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ప్రాంతంలోనే భాషాచారణ విలక్షణంగా తయారయింది. 11వ శతాబ్దానికి కొంత అటు ఇటుగా నన్నేచోడుడు వంటి కవులు ఈ ప్రాంతంలో జీవించడం వల్ల కూడా రాయలసీమ ప్రాదేశిక మాండలిక ప్రత్యేకతతో ఏర్పడదానికి దోహదం చేసింది. 11వ శతాబ్దంలో నన్నయ భారతాంధ్రీకరణ చేస్తున్న సమయానికి రాయలసీమ మాండలిక వినూత్న రీతిలో స్థిరపడింది.

తొలి తెలుగు భాషా రూపాలు (రేనాటి చోళులు & బాణులు) క్రీ॥శ॥ 6వ శతాబ్దం నుండి 9వ శతాబ్దం మధ్య కాలంలో లభించిన శాసనాలు అనంతపురం యాసలోని "ప్రాచీనత"కు నిదర్శనాలు.

**1.1.** విజయనగర కాలం – పరిపాలనా మాండలికం (క్రీ॥శ॥ **14 – 16** శతాబ్దాలు) ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుగొండ, లేపాక్షి, రాయదుర్గం ప్రాంతాల్లో లభించిన వందలాది శాసనాలు ఈ అధ్యాయానికి వెన్నెముక.

**1.1.2.** క్రియారూపాల్లో మార్పు : శాసనాల్లోని "విడచినాడు", "ఇచ్చినాడు" వంటి రూపాలు నేటి యాసలో "ఇచ్చేసినాడు", "పంపించేసినాడు" వంటి సంపూర్ణ క్రియా రూపాలకు పునాది వేశాయి. "ఇసి" అనే ప్రత్యయం చేరడం.

ముట్టాయి : పెనుగొండ శాసనాల్లో "దానము ముట్టాయి" అనే ప్రయోగం ఉంది. నేటి అనంతపురం యాసలో "సొమ్ము ముట్టిందా?" లేదా "నీకు ముట్టిందా?" (నీకు దక్కిందా/అందిందా?) అని వాడటం ఉంది.

**1.1.3.** రూకలు & సుంకం: పన్నులను "సుంఖం" అని, నాణేలను "రూకలు" అని పేర్కొన్నారు. ఇప్పటికీ ముసలివారు "ఒక్క రూక కూడా లేదు" అని అనడం మనం వింటుంటాం.

**1.2.**

**1.2.1.** హళ్లి > పల్లి : పశ్చిమ అనంతపురం (రాయదుర్గం, మడకశిర, చిలమత్తూరు మొ॥న ప్రాంతాల్లో ) శాసనాల్లో కన్నడ ప్రభావంతో "పల్లి" అనే పదం "హళ్లి"గా మారడం కనిపిస్తుంది.

**1.2.1.2.** శాసన భాష నుండి నేటి యాసకు మారిన కొన్ని శబ్దాలు :

**1.2.1.3.**అ. శకట రేఫ (ఱ) లోపం : శాసనాల్లో ఉన్న 'ఱ' (ఉదా : చెఱువు, కఱ్ఱ) నేటి యాసలో సామాన్య 'ర'గా స్థిరీకరించబడింది.

**2.1.1.**ఆ. అనునాసిక వినియోగం : ప్రాచీన శాసనాల్లోని అరసున్నలు, నిండు సున్నలు కాలక్రమేణా లోపించి, మాటలో ఒక విధమైన "బిగువు" (Tension) ఏర్పడింది.

**1. 3.** సరిహద్దు భాషా ప్రభావం

అనంతపురం మాండలికం కేవలం ఒక భాషా రూపం కాదు, అది రెండు గొప్ప ద్రావిడ భాషల (తెలుగు, కన్నడ) సుందర సమ్మేళనం. ముఖ్యంగా పశ్చిమ మరియు దక్షిణ అనంతపురం ప్రాంతాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.

**1.3.1.** భౌగోళిక విస్తీర్ణం – భాషా సరిహద్దులు

**1.3.1.2.**మడకశిర & హిందూపురం : ఈ ప్రాంతాలు మూడు వైపులా కర్ణాటకతో చుట్టుముట్టబడి ఉండటం వల్ల, ఇక్కడి తెలుగులో కన్నడ పదాల వాడుక చాలా ఎక్కువ.

**1.3.1.3.**రాయదుర్గం & కళ్యాణదుర్గం: బళ్ళారి ప్రభావం వల్ల ఇక్కడ భాషలో ఒక రకమైన "సొగు" కనిపిస్తుంది.

**1.3.1.4.** మాండలిక పదజాలం – కన్నడ మూలాలు

సాధారణ వ్యవహారంలో మనం వాడే అనేక పదాలు కన్నడ నుండి వచ్చి తెలుగు రూపం సంతరించుకున్నాయి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

: అనంతపురం పదంకన్నడ మూలం అర్థం అంతే /అవును / అలాగే (ఊతపదంగా వాడతారు)
మాదిరి/ మాదరి/లాగా / విధంగా (ఆ మాద్రి చెయ్)
యెందు/ఏందు/ఎప్పుడు (ఎన్నడు అనే అర్థంలో)
బేగనే/బేగన/త్వరగా (త్వరగా రా అనడానికి)

**1.4. వ్యాకరణ ప్రభావం :**

భాషలోని పదాలే కాకుండా, వాక్య నిర్మాణం కూడా ప్రభావితమైంది :

**1.4.1.ప్రశ్నార్థకాలు :** కన్నడంలో ప్రశ్న అడిగేటప్పుడు వాక్యం చివర 'నా' లేదా 'లా' వాడతారు. అదే ప్రభావంతో అనంతపురం యాసలో "వస్తావా?" అనడానికి బదులు "వస్తావా నా?" లేదా "చెప్పినావా నా?" అని అనడం కనిపిస్తుంది.

**1.4.2.లింగ భేదం :** కొన్ని సరిహద్దు గ్రామాల్లో వస్తువులను సంబోధించేటప్పుడు కన్నడ ప్రభావంతో లింగ మార్పిడి జరుగుతుంది (ఉదా: గాలి వస్తాందాడు).

**2.గ్రామాల పేర్లు – భాషా చిహ్నాలు :**

దక్షిణ భారతదేశాన్ని వైదిక జైన, బౌద్ధ, వీరశైవ, విశిష్టాద్వైత మతదర్శనాలు తీవ్రంగా ప్రభావితం చేశాయి. దేవర, శ్రవణ, బసది, పాదు వంటి విశేషాలు ఆనాటి జైనమత అస్తిత్వాన్ని వివరిస్తాయి. ఘంటసాల, అమరావతి, నాగార్జున కొండ లాంటి పేర్లు బౌద్ధమత ప్రభావాన్ని తెలియజేస్తాయి. నంద్యాల, మహానంది వీర శైవ చైతన్యాన్ని చెబుతాయి. రామానుజుని పల్లె, అమ్మాజి పల్లి, అయ్యగార్లపల్లి వంటివి విశిష్టాద్వైత ప్రభావాన్ని నిర్దిష్టంగా అంచనా వేస్తాయి. విశిష్టాద్వైత, శైవ మత, వీరశైవ మత ప్రభావాలు తిరుమల, శ్రీశైల, శ్రీకాళహస్తి క్షేత్ర రచనలలో విశేషంగా దర్శనం ఇస్తాయి. జైన మతాచార్యుడైన కొండకుందా చార్యుని పేరు మీదుగా కొండకుందాపురం కొనకొండ్లగా స్థిరపడింది. మత పరిస్థితులే కాకుండా నిర్దిష్టమైన చారిత్రక సంఘటనలను కూడా వివరిస్తాయి. సాతానికోట, సాతనూరు, శాసనకోట పేర్లు ఆంధ్ర ప్రదేశ్ లో శాతవాహనుల ఉనికిని తెలియజేస్తాయి.

బుక్కరాయల ఆస్థానంలో నాచన సోముడు ఉండేవాడు అయనకు పెంచికలదిన్నె గ్రామాన్ని ప్రదానం చేశాడు అయితే ప్రస్తుతం ఈ గ్రామాన్ని ప్రదాత పేరుగా మీదుగా బుక్కపట్నం(కదప జిల్లా)గా వ్యవహరిస్తున్నారు. అనంతపురం జిల్లాలోని బుక్కరాయసముద్రం, బుక్కపట్నం చెరువుల్ని బుక్కరాయలు తవ్వించాడు ఆయన పేరు మీదుగానే ఈ గ్రామాలు వ్యవహారంలో ఉన్నాయి.

అనంతపురం జిల్లాలోని అనేక గ్రామాల పేర్లు అక్కడి సహజ భౌగోళిక లక్షణాలు, నీటి వనరులు మరియు వృక్షసంపద ఆధారంగా ఏర్పడ్డాయి. ఈ పేర్ల వెనుక ఉన్న కొన్ని ముఖ్యమైన సహజ లక్షణాలు ఇక్కడ ఉన్నాయి.

**2.1. నీటి వనరులు ;**

జిల్లాలోని చాలా గ్రామాల పేర్లు నీటి వనరులను సూచిస్తాయి.

**సాగరం/సముద్రం :** "అనంతపురం" అనే పేరు అనంతసాగరం అనే పెద్ద చెరువు నుండి వచ్చింది (దీని అర్థం 'అంతులేని సముద్రం' వంటిది). బుక్కరాయసముద్రం వంటి గ్రామాలు కూడా ఇలాగే ఏర్పడ్డాయి. చోళసముద్రం, నాగసముద్రం, భోగసముద్రం, ధూపసముద్రం, హరేసముద్రం, రంగసముద్రం, తిమ్మసముద్రం, బ్రహ్మసముద్రం, భైరసముద్రం, బుల్లసముద్రం, మైలసముద్రం, మలసముద్రం, కంచిసముద్రం, పాలసముద్రం, బాలసముద్రం, కాళసముద్రం, జక్క సముద్రం, లక్కసముద్రం మొదలైనవి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**కుంట :** గ్రామాల్లో నీటి నిల్వ కోసం నిర్మించిన చెరువులు లేదా సహజ కుంటల ఆధారంగా పేర్లు వచ్చాయి.
ఉదా : నరసనాయుని కుంట, పూలకుంట, ఎర్రగుంట, చింతకుంట, కోమటికుంట, పందికుంట, పెద్దకౌకుంట్ల, చిన్న కౌకుంట్ల, రేకుల కుంట, పూలకుంట, గండికుంట, దురద కుంట, మంగలకుంట, నంబులపూలకుంట, గౌదనకుంట, కదరకుంట, తగరకుంట, ముత్తవ కుంట, వేపకుంట, పోతుకుంట, ఏలుకుంట, ఏలుక్కుంట్ల, పత్తికుంట పల్లి.

**రేవు :** పుల్లలరేవు, జక్కలరేవు, మానిరేవు, కైరేవు, చిన్నచిగుళ్ళ రేవు, పెద్ద చిగుళ్ల రేవు, చీకిరేవులపల్లి.

**చెరువు:** జక్కలచెరువు, నల్లచెరువు, మరియు ఓబులదేవర చెరువు. తలారి చెరువు, సలకం చెరువు, రాయలచెరువు, జక్కల చెరువు, సలకం చెరువు, చింతల చెరువు, కొత్తచెరువు, పాతచెరువు, రాగులచెరువు, రావుల చెరువు, అప్పరా చెరువు, మొలకల చెరువు, వెంగలమ్మ చెరువు, వసంత చెరువు, బెల్లాల చెరువు, దేవుల చెరువు, ముత్యాల చెరువు, మేకల చెరువు, నల్ల చెరువు, తొడగొట్ట చెరువు, కేతిగానిచెరువు,

**కాలువ :** కాటిగానికాలువ, కాలువపల్లి, మల్లాకాలువ, వంకరాజు కాలువ, జాలాకాలువ, నూతన కాలువ, తాళ్ళకాలువ.

**మడుగు :** నూతిమడుగు, మునిమడుగు, వేల్పుమడుగు, మడుగుపల్లి, మద్దిమడుగు, ముంటిమడుగు.

**ఏరు :** యాలేరు, ఇప్పేరు, చియ్యేడు, బూదేడు, కూడేరు, మొలకలేడు, ఆకులేడు, చాగిలేరు, చాగలేరు, మద్దిలేరు, పులేరు, వానవోలు వంటివి నీటి ఆధారితంగా ఏర్పాటుచేసుకున్న గ్రామాలు.

**2.2. భూమి మరియు కొండల లక్షణాలు ;**

భౌగోళిక పరిస్థితులను బట్టి కూడా గ్రామాల పేర్లు నిర్ణయించబడ్డాయి :

**కొండలు :** జిల్లాలో అక్కడక్కడా ఉండే కొండల ఆధారంగా కరాడికొండ, దేవరకొండ, ఒంటికొండ, వంటి పేర్లు వచ్చాయి.

**నేల రంగు/రకం :** ఇక్కడి ఎర్ర మరియు నల్ల నేలల ప్రభావం పేర్లలో కనిపిస్తుంది.
ఉదా : ఎర్రంపల్లి, ఎర్రమల్లె పల్లి, నల్లపాడు, నల్లమాడ, నల్లలమ్మ స్వామి ఆలయం ఉన్న కనంపల్లి.

**కట్టకిందపల్లి :**

కట్టకిందపల్లి అనే పేరు పక్కాగా భౌగోళిక లక్షణాల ఆధారంగా ఏర్పడిన పేరు. దీనిని విడదీసి చూస్తే ఆ గ్రామం యొక్క అమరిక అర్థమవుతుంది:

**కట్ట :** అంటే సాధారణంగా ఒక చెరువు గట్టు (Bund) లేదా అడ్డుకట్ట అని అర్థం.

**కింద :** అంటే ఆ కట్టకు దిగువన లేదా కింది భాగంలో ఉండటం.

**పల్లి/పల్లె :** అంటే ఒక చిన్న నివాస ప్రాంతం లేదా గ్రామం. అంటే, ఆ గ్రామం ఒక చెరువు కట్ట కింద లేదా దిగువన వెలిసింది అని దీని అర్థం. అనంతపురం లాంటి రాయలసీమ జిల్లాల్లో పూర్వం సాగునీరు మరియు తాగునీటి కోసం పెద్ద పెద్ద చెరువులు నిర్మించేవారు. ఆ చెరువు కట్టకు దిగువన ఉండటం వల్ల పొలాలు సాగు చేసుకోవడానికి వీలుగా ఉండేది, అందుకే ప్రజలు అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకునేవారు.

అనంతపురం జిల్లాలో ఇలాంటి పేర్లతో మరికొన్ని ఉదాహరణలు :

**చెరువు కిందపల్లి :** నేరుగా చెరువు కింద ఉన్న గ్రామం.

**కట్టపల్లి :** కట్ట పైన లేదా కట్ట పక్కన ఉన్న గ్రామం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

రాచనపల్లె, ఇటిక్యాలపల్లె వంటి 'పల్లె' లేదా 'పల్లి' అనే ప్రత్యయంతో పేర్లు ఉన్నాయి.

**2.3.** వృక్ష సంపద నేపథ్యంలో స్థానికంగా పెరిగే చెట్లు లేదా తోటల ఆధారంగా కూడా పేర్లు పెట్టారు :

**ఆకుతోటపల్లి :** ఆకు తోటలు (తమలపాకు లేదా ఇతర తోటలు) ఎక్కువగా ఉండటం వల్ల ఈ పేరు వచ్చింది. ఆకుతోటపల్లి పేరు కూడా ఆ ప్రాంతంలో ఒకప్పుడు విరివిగా సాగైన ఒక ప్రత్యేకమైన పంట ఆధారంగా వచ్చింది. దీనిని విడదీస్తే :ఆకుతోట : అంటే 'తమలపాకు తోట' అని అర్థం. పాత రోజుల్లో తమలపాకులను కేవలం 'ఆకు' అని పిలిచేవారు.

**పల్లి :** నివాస ప్రాంతం. అంటే, ఎక్కడైతే తమలపాకు తోటలు ఎక్కువగా ఉండేవో, ఆ గ్రామానికి 'ఆకుతోటపల్లి' అనే పేరు స్థిరపడిపోయింది.

దీని వెనుక ఉన్న భౌగోళిక నేపథ్యం : తమలపాకు తోటలు పెరగాలంటే నిరంతరం తేమ, చల్లని వాతావరణం మరియు సమృద్ధిగా నీరు ఉండాలి. అనంతపురం జిల్లాలో ఇలాంటి పేరు ఉన్న గ్రామాల దగ్గర సాధారణంగా చెరువులు లేదా బావులు తోటలకు నీరందించే పెద్ద నీటి వనరులు పక్కనే ఉంటాయి.

**వృత్తి :** ఆ గ్రామ ప్రజల ప్రధాన వృత్తి ఒకప్పుడు తమలపాకుల సాగు అయి ఉంటుంది. ఇక్కడి నుండి వేరే ప్రాంతాలకు ఆకులను ఎగుమతి చేసేవారు.

**చింతకుంట :** చింత చెట్లు మరియు కుంట ఉన్న ప్రాంతాన్ని సూచిస్తుంది.చింతకుంట అనే పేరు ఆ ప్రాంతంలోని వృక్ష సంపద మరియు నీటి వనరుల కలయికను సూచిస్తుంది. దీనిని ఇలా విడదీయవచ్చు: చింత అంటే చింత చెట్టు. కుంట అంటే ఒక చిన్న నీటి కుంట లేదా చెరువు అంటే, ఒక చింత చెట్టు పక్కన ఉన్న కుంట లేదా చింత చెట్లు ఎక్కువగా ఉన్న కుంట ప్రాంతం అని దీని అర్థం.

భౌగోళిక మరియు చారిత్రక నేపథ్యం :

**గుర్తుగా చింత చెట్టు :** పూర్వ కాలంలో ఒక గ్రామానికి లేదా ప్రాంతానికి పేరు పెట్టేటప్పుడు అక్కడ ఉన్న పెద్ద చింత చెట్టును ఒక ల్యాండ్మార్క్ (గుర్తుగా) భావించేవారు. ఆ చెట్టు పక్కనే నీటి కుంట ఉండటం వల్ల ఆ ప్రాంతానికి చింతకుంట అని పేరు వచ్చి ఉంటుంది.

**అనంతపురం జిల్లాలో:** అనంతపురం జిల్లాలోని వాతావరణానికి చింత చెట్లు చాలా అనుకూలం. జిల్లాలో ధర్మవరం, కళ్యాణదుర్గం, కనేకల్ వంటి మండలాల్లో "చింతకుంట" పేరుతో గ్రామాలు ఉన్నాయి.

**నీటి ప్రాముఖ్యత:** రాయలసీమ వంటి ప్రాంతాల్లో ప్రతి నీటి చుక్కా విలువైనదే. అందుకే కుంటలు, బావులు, చెరువుల చుట్టూనే గ్రామాలు వెలిశాయి.

**2.4. వాతావరణం మరియు ఎడారి లక్షణాలు ;**

అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రాంతాలు (ఉదాహరణకు దర్గా హోన్నూర్ పరిసరాలు) ఎడారి లక్షణాలను (Sand dunes) కలిగి ఉంటాయి. ఇలాంటి భౌగోళిక మార్పులు కూడా ఆ ప్రాంత గుర్తింపును ప్రభావితం చేస్తాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఊర్ల పేర్లను గమనిస్తే భాషా చరిత్ర అర్థమవుతుంది:

**హళ్లి :** కన్నడలో హళ్లి అంటే పల్లె. జిల్లాలో 'హళ్లి' తో ముగిసే ఊర్లు వందల్లో ఉన్నాయి. (ఉదా: మోద, హళ్లి, గొల్లపల్లి హళ్లి).

**వట్టి / పట్టణం :** రాయదుర్గం వైపు ఊర్ల పేర్లు కన్నడ ఉచ్చారణతో 'వట్టి'/హట్టి అని ముగుస్తాయి. అనంతపురం గ్రామాల పేర్లు కేవలం గుర్తింపు కోసమే కాకుండా, ఆ ప్రాంతం యొక్క వ్యవసాయ చరిత్రకు ప్రతిబింబాలుగా నిలుస్తాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**3.వృత్తి పదజాలం -- శ్రమజీవుల భాషా వైవిధ్యం ;**

అనంతపురం మాండలికంలోని అసలుసిసలైన బలం ఇక్కడి వృత్తి పదజాలంలో ఉంది. కరువును జయించే రైతన్న గుండె ధైర్యం, మగ్గంపై కళలను సృష్టించే నేతగాడి నైపుణ్యం ఇక్కడి పదాల్లో కనిపిస్తాయి.

**3.1 వ్యవసాయ పదజాలం ;**

అనంతపురం జిల్లా ప్రధానంగా వేరుశనగ సాగుకు ప్రసిద్ధి. ఈ వృత్తికి సంబంధించి నిఘంటువుల్లో కూడా దొరకని అద్భుతమైన పదాలు ఇక్కడ ఉన్నాయి:

**శనక్కాయలు :** వేరుశనగ (Groundnuts). దీనిని జిల్లా అంతట 'శనక్కాయలు' అనే అంటారు.

వృక్షజాతులకు సంబంధించి నారాయణమాత్యుడు "హంస వింశతి"లో సీస పద్యంలో చెప్పిన విధానాన్ని గమనిస్తే శనక్కాయల ప్రస్తావన కూడా మనకు కనిపిస్తుంది.

సీ॥ జిల్లేడు వెంపలి జిడ్డువెంపలి పైడితంగేడు తంగేడు తగిరి సుసై
ములు వెంపలి ములుసై గలిజేరు గుంటగల్జేరును దంతి బందారి నేల
తంగేడు మెట్టబందారి దుందుగ బ్రహ్మదండి భూతుల సెల్వదండిచల్ల
పిల్లి మూడుపుచెంగ పిల్లడ్లు చిత్రమూలము నల్లేరి కోలారుపాస్న
ముయ్యాకు పొన్నయు మొగబీఱు తుత్తెర బంక దుత్తెర హంసపాడిగంట
కామ జేలుగు మెట్టదామర వెఱ్ఱి సెనగ జంబీరము కాచి నల్లకాచి
శ్రీతులసియు సంబరేణు నేలుసిరి కేశ్వరి నేల వేమూటి చల్లగడ్డ
సహదేవి జుట్టుప చలిపిండి చిటముటి పెన్నేరు విషబొద్ది పిండిదొండ
నెమటాయి గొలిమిడి నీరుబచ్చలి ప్రబ్బివేరు గన్నేరాడుబీఱనేతి
బీర పేరాముతి పీచరములు గొలిమిడి చేదుపొట్ల యుమ్మెత్త తిప్ప
తీగ విష్ణుక్రాంత తీంద్రెల్ల చిత్రమూలము దొండతఱెగె ముల్లంగి గొల్ల
జీడెద్దు మట్టెకు చేగొట్ట చంద్రకాంతెల్లని యబ్బెండ యెల్లతుమ్మి
కుప్పి సూర్యకాంత ముప్పుదు నరవంజ గాడిదెగడపర కన్యెకుమర
నల్లగెంటెన పూలి తెల్లగెంటెన యుత్తరేణు గుబ్బిరి సంబరేణుబండి
గురిగింజ గురువింద తురకపత్తియు బత్తి తిలపిద చబ్బెండ చెలివిచీకి
వెలగ విషమదారి వెట్టికుందెన మంచికుందెన కలబంద గువ్వగుత్తి
మామెనయము నేలమామెన యటకమామిడి దూల గోవెల మేక మేయ

తే.గీ. నాకు నల్లేరు సులిజెముడాకు జెముడు
నేల తాత కసిందెయు గోలచెముడు
బొంతచెముదుల్లియును సదాముపై మొదలు
గా గలుగునట్టి చిరుచెట్లు గాంచియండ

(హం.వి.4.4.)

ఈ పద్యం ఆరవ పాదంలో వెఱ్ఱి సెనగ అనే చిరు చెట్టు ప్రస్తావన ఉంది. అది వేరుశెనగ వృక్షజాతుల్లో ఉన్నవి కూడా చిరు చెట్లు కాయగూరలు కూరగాయలలో ఉన్నాయి. సెనగ పంట ప్రాచీన కాలం నుండి ఉంది. వేరుశనగలు మాత్రం పోర్చుగీసులో భారత దేశంలో ప్రవేశపెట్టారు. పై సీస మాలికలో చెప్పిన చెట్లలో నేల ఉసిరి, ముల్లంగి, పత్తి వంటివి పొలాల్లో పండించేవి. ఔషధ వృక్షాలుగా సిద్ధవటం వంటి కైఫీయత్తులో చెప్పిన ఉసిరి, నేల ఉసిరి, చిత్రమూలం, ఈశ్వరి వంటివి కూడా పై సీసా మాలికలో ఉన్నాయి. అందువల్ల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ఇక్కడ చెప్పిన వెట్టి సెనగ వేరుసెనగ అనడంలో సందేహం లేదు. వేరుశెనగ ప్రస్తావన చేసిన మొదటి కవి నారాయణామాత్యుడు.

**గుంటక / గొర్రు :** పొలం దున్నడానికి వాడే పనిముట్లు. 'గుంటక తోలడం' అంటే పొలాన్ని చదును చేయడం. అనంతపురం మాండలికంలో (రాయలసీమ యాసలో) "గుంటక" అనే పదం ప్రధానంగా వ్యవసాయానికి సంబంధించిన ఒక ముఖ్యమైన పరికరాన్ని సూచిస్తుంది.

'గొర్రు' అనే పదం రాయలసీమ మాండలికంలో కేవలం ఒక వ్యవసాయ పరికరమే కాకుండా, భాషా పరంగా లోతైన పరిణామాన్ని కలిగి ఉంది. దీని పరిణామ క్రమాన్ని ఈ క్రింది అంశాల ద్వారా అర్థం చేసుకోవచ్చు.

**1. మూల ద్రావిడ మూలాలు ;**

**ప్రాచీన రూపం:** 'గొర్రు' పదం మూల ద్రావిడ భాషలోని koru లేదా goru అనే ధాతువు నుండి పుట్టి ఉండవచ్చని భాషా శాస్త్రవేత్తల అభిప్రాయం.

ద్రావిడ భాషల్లో 'గోరడం' అంటే గీకడం లేదా తవ్వడం అని అర్థం. నేలను గీకుతూ లేదా తవ్వుతూ విత్తనాలు వేసే పరికరం కాబట్టి దీనికి 'గొర్రు' అనే పేరు స్థిరపడింది.

**2. ధ్వని పరిణామం**

కాలక్రమేణా ఉచ్చారణలో మార్పులు వచ్చి, ప్రాచీన రూపాల నుండి తెలుగులో 'గొర్రు'గా రూపాంతరం చెందింది. కన్నడలో దీనిని 'కూరు' అని, తమిళంలో నేలను దున్నే ప్రక్రియను సూచించే పదాలకు దగ్గరి పోలికలు ఉన్నాయి.

**3. అర్థ పరిణామం**

**వ్యాప్తి :** ప్రారంభంలో ఇది కేవలం నేలను చదును చేసే 'పలు గొర్రు'కు మాత్రమే పరిమితమై ఉండేది.

**ప్రత్యేకత:** వ్యవసాయ సాంకేతికత పెరిగే కొద్దీ, విత్తనాలు వేసే విత్తు గొర్రు, కలుపు తీసే గుంటక వంటి విభిన్న రూపాలకు ఈ పదం మూలమైంది.

**మాండలిక స్థిరత్వం:** కోస్తా ప్రాంతంలో 'నాగలి' (Plough) అనే పదం ప్రాచుర్యం పొందితే, రాయలసీమలో 'మదక'తో పాటు విత్తే ప్రక్రియకు 'గొర్రు' అనే పదం అత్యంత ప్రామాణికంగా మిగిలిపోయింది.

**4. సాంస్కృతిక పరిణామం**

సామెతలు మరియు జాతీయాలలో ఈ పదం చేరడం ద్వారా ఇది కేవలం వృత్తి పదంగా కాక, ఒక జీవన శైలికి చిహ్నంగా మారింది (ఉదాహరణకు: "గొర్రు పోయినా ఆరు పోయింది" అంటే సమయం మించిపోయింది అని అర్థం).

పొలాన్ని దున్నిన తర్వాత నేలను చదును చేయడానికి లేదా విత్తనాలు చల్లిన తర్వాత మట్టిని కప్పడానికి ఉపయోగించే చెక్క లేదా ఇనుప పరికరాన్ని "గుంటక" అంటారు.

అనంతపురం వంటి రాయలసీమ ప్రాంతాల్లో వ్యవసాయం ప్రధాన వృత్తి కావడం వల్ల, ఈ పదం వారి దైనందిన భాషలో అంతర్భాగమైంది. స్థానిక మాండలికంలో దీన్ని "గుంటక తోలడం" (పొలాన్ని చదును చేయడం) అని వ్యవహరిస్తారు. దీనిని కొన్ని ప్రాంతాల్లో "పాపటం" లేదా "చెక్కమాను" అని కూడా పిలుస్తారు.

**ఉపయోగాలు :**

- దున్నిన నేలలోని మట్టి గడ్డలను పగులగొట్టి నేలను సమం చేయడానికి వాడుతారు.
- పొలంలో కలుపు మొక్కలను తొలగించడానికి ఎద్దుల సహాయంతో దీనిని నడిపిస్తారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

- ప్రస్తుత కాలంలో ట్రాక్టర్లకు కూడా పెద్ద పరిమాణంలో ఉండే గుంటకలను అమర్చి వాడుతున్నారు.

**కుడుత/కుడితి:** పశువులకు ఇచ్చే నీరు (దాణా కలిపిన నీరు). "గొడ్లకు కుడుత పోసినావా నా?" అని అడుగుతారు. అనంతపురం మాండలికంలో (రాయలసీమ యాసలో) "కుడితి" అనేది పశువుల మేతకు సంబంధించిన ఒక ముఖ్యమైన ద్రవ పదార్థం. కుడుత అనే పదం కుడితిగా మారడం భాషాశాస్త్రపరంగా ఒక ఆసక్తికరమైన పరిణామం. ఇది ప్రధానంగా వర్ణ సామ్యం మరియు అర్థ సంకోచం వంటి ప్రక్రియల ద్వారా జరిగింది.

దీని పరిణామ క్రమాన్ని ఇలా విశ్లేషించవచ్చు :

**వర్ణ మార్పు :**

మూల పదం కుడుతలో 'త' అనే అక్షరం ఉంది. తెలుగు భాషా పరిణామంలో కొన్ని సందర్భాల్లో పదాల చివర ఉండే 'అ' కారం, ముందున్న అక్షరాల ప్రభావం వల్ల లేదా ఉచ్చారణ సౌలభ్యం కోసం 'ఇ' కారంగా మారుతుంది.

ఇక్కడ 'కుడుత' లోని చివరి 'త' అక్షరం 'తి' గా మారింది. ఇది ప్రధానంగా ద్రావిడ భాషల్లో కనిపించే స్వర మార్పు ప్రక్రియ. దీనివల్ల 'కుడుత' కాస్తా 'కుడుతి' గా, ఆపై ఉచ్చారణలో కుడితి గా స్థిరపడింది.

**అర్థ పరిణామం:**

**కుడుత:** మొదట్లో ఇది ఒక రకమైన పాత్రను లేదా ద్రవ పదార్థాన్ని నిల్వ చేసే విధానాన్ని సూచించేది (కుడుతొట్టి).

**కుడితి :** కాలక్రమేణా ఈ పదం కేవలం "పశువుల తాగునీరు" (బియ్యం కడిగిన నీరు, గంజి కలిపిన మిశ్రమం) అనే ప్రత్యేక అర్థానికి పరిమితమైంది.

**ప్రాంతీయ ప్రభావం (మాండలికం) :**

రాయలసీమ వంటి ప్రాంతాలలో పశువుల పోషణకు ఇచ్చే ప్రాధాన్యత వల్ల ఈ పదం నిత్య జీవితంలో భాగంగా మారింది. ఉచ్చారణలో "కుడుత" కంటే "కుడితి" అనే రూపమే ప్రజలకు సులభంగా అనిపించి వాడుకలోకి వచ్చింది.

సారాంశంగా, ఉచ్చారణలో కలిగే సౌలభ్యం కోసం చివరి అచ్చు మారడం (కుడుత > కుడితి) వల్ల ఈ రూపం ఏర్పడింది.

వంటింట్లో బియ్యం కడిగిన నీళ్లు, గంజి, చద్దినీళ్లు మరియు మిగిలిపోయిన వంటలను కలిపి పశువులకు (ముఖ్యంగా ఆవులు, గేదెలకు) త్రాగించే ద్రవ ఆహారాన్ని కుడితి అంటారు. దీనిని మరింత బలవర్ధకం చేయడానికి ఇందులో తవుడు, గానుగ పిండి (చెక్క), లేదా పప్పు నూకలను కలుపుతారు. అనంతపురం గ్రామాల్లోని ప్రతి ఇంట్లో ఈ కుడితిని నిల్వ చేయడానికి మట్టితో చేసిన ఒక పెద్ద పాత్ర ఉంటుంది, దీనిని "కుడుతొట్టి" అని పిలుస్తారు. ఈ పదం సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని పశుపోషకుల భాషలో ఎక్కువగా వినిపిస్తుంది. దీనిపై తెలుగులో "కుడితిలో పడ్డ ఎలుకలాగా" అనే సామెత ప్రసిద్ధి. ఏదైనా ఇబ్బందికరమైన పరిస్థితిలో చిక్కుకుని బయటపడలేక కొట్టుమిట్టాడే వారిని ఉద్దేశించి ఈ మాట వాడతారు. రాయలసీమ ప్రాంతంలో పశువుల పట్ల ఉన్న మక్కువ, వారి జీవనశైలిలో పశుపోషణ ప్రాముఖ్యతను ఈ పదం ప్రతిబింబిస్తుంది.

**కుడుతొట్టి:** కుడితిని పోయడానికి ఉపయోగించే పెద్ద పాత్ర. పాత కాలంలో ఇవి మట్టితో లేదా రాతితో చేసినవి ఉండేవి, ఇప్పుడు సిమెంటుతో కడుతున్నారు.

**గానుగ పిండి (చెక్క):** వేరుశనగలు లేదా వేరే నూనె గింజలను గానుగలో ఆడి నూనె తీసిన తర్వాత మిగిలే పొట్టు. ఇది పశువులకు మంచి బలవర్ధకమైన ఆహారం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**గడ్డివాము:** కోసిన వరి గడ్డిని లేదా జొన్న చొప్పను పొలం దగ్గరగాని, ఇంటి ముందర గాని ఒక క్రమ పద్ధతిలో కుప్పగా పేర్చడాన్ని "గడ్డివాము" అంటారు.

**మేత / సోపు:** పశువులకు వేసే గడ్డిని లేదా పచ్చి మేతను అనంతపురం వైపు "సోపు వేయడం" అని కూడా అంటారు.

**తవుడు:** వడ్లను మిల్లులో పట్టించినప్పుడు బియ్యం పైన ఉండే పొర పొట్టులా వస్తుంది. దీన్ని కుడితిలో కలిపి పశువులకు త్రాగిస్తారు.

**కొట్టం:** ఆవులు, గేదెలు లేదా ఎద్దులను కట్టే పాకను "కొట్టం" అంటారు. కొష్టం (సంస్కృతంలో గోష్ఠ) అనే పదం నుండే కొట్టం అనే పదం పరిణామం చెందింది. ఇది భాషాశాస్త్ర పరంగా ఒక ఆసక్తికరమైన మార్పు.

దీని పరిణామ క్రమం ఇలా జరిగింది.

సంస్కృత మూలం (గోష్ఠ – Gostha): సంస్కృతంలో 'గోష్ఠ' అంటే పశువులు నివసించే స్థలం లేదా మంద అని అర్థం.

ప్రాకృత రూపం (గొట్ఠ – Gottha): సంస్కృతం నుండి ప్రాకృతంలోకి వచ్చేసరికి 'ష్ఠ' అనే సంయుక్తాక్షరం 'ట్ఠ'గా మారింది. ప్రాకృత ప్రభావంతో తెలుగులోకి వచ్చే పదాలలో ఇటువంటి మార్పులు సహజం.

తెలుగు పరిణామం (కొట్టం – Kottam): తెలుగులో 'గొట్ఠ' క్రమంగా 'కొట్టం'గా స్థిరపడింది.

**శబ్ద మార్పు:** సంస్కృతంలోని 'గ' (ఘోషం) తెలుగులో 'క' (సరళం) గా మారడం, మరియు చివర 'ము' చేరడం వల్ల 'కొట్టము' లేదా 'కొట్టం' ఏర్పడింది.

**అర్థ పరిణామం:** మొదట్లో కేవలం పశువుల పాకను సూచించిన ఈ పదం, చారిత్రక కాలంలో ఒక పరిపాలనా విభాగాన్ని (జిల్లా వంటి ప్రాంతం) సూచించడానికి కూడా వాడబడింది (ఉదాహరణకు: కమ్మనాటి కొట్టం, బోయకొట్టం).

ప్రస్తుతం రాయలసీమ మరియు ఇతర గ్రామీణ ప్రాంతాలలో ఈ పదం పశువులను కట్టేసే పాక లేదా షెడ్డు అనే అర్థంలోనే ప్రాచుర్యంలో ఉంది.

**తొట్టి:** ఆవులు, గేదెల మందను 'తొట్టి' అని పిలుస్తారు. ఇది అత్యంత ప్రాచీన తెలుగు పదం. అనంతపురం మాండలికంలో "తొట్టి" అనేది పశువులకు సంబంధించిన ఒక పదమే.

దీనికి రెండు ప్రధాన అర్థాలు ఉన్నాయి : అవి;

**పశువుల తొట్టి:** పశువులకు గడ్డి లేదా మేత వేయడానికి కొట్టంలో నిర్మించిన పొడవైన రాతి లేదా సిమెంటు గట్టును "తొట్టి" అని పిలుస్తారు. కొన్ని ప్రాంతాల్లో దీన్ని 'గాడి' అని కూడా అంటారు. ఉదా : "ఎద్దులకు తొట్టిలో సోపు వేసి రా."

**దంతాల ఖాళీ:** పళ్ళు ఊడిపోయి నోట్లో ఏర్పడిన ఖాళీని లేదా దంతాల మధ్య ఉండే సందును కూడా "తొట్టి" లేదా "తొట్టి నోరు" అంటారు.

గమనిక : అనంతపురం వ్యవసాయ నేపథ్యంలో 'తొట్టి' అంటే పశువులు మేత తినే స్థలం అని అర్థం.

**గాడి :** ఇది పశువుల కొట్టంలో మేత (గడ్డి) వేయడానికి ఉపయోగించే ఒక పొడవైన అరుగు వంటి నిర్మాణం. తొట్టి మరియు గాడి అనే పదాలను ఒకే అర్థంలో వాడుతుంటారు.సాధారణంగా రాళ్లతో లేదా సిమెంటుతో కట్టి, పశువులు సులభంగా మేత తినడానికి వీలుగా దీన్ని రూపొందిస్తారు.

**పశువుల సావిడి :** పశువులను కట్టే పాకను లేదా షెడ్డును అనంతపురం వైపు "సావిడి" అని కూడా అంటారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ఎండ, వానల నుండి పశువులను రక్షించడానికి దీన్ని ఉపయోగిస్తారు.

**కడివే/కడవ :** ఇది నీటిని లేదా కుడితిని మోయడానికి వాడే ఒక రకమైన మట్టి పాత్ర (కుండ).

**చిక్కం :** పశువులకు మేతను (ముఖ్యంగా జొన్న చొప్ప లేదా గడ్డి) మోసుకెళ్లడానికి వాడే తాడుతో అల్లిన జాలీ వంటిది.

**పైరు గాలి :** పడమర నుండి వీచే గాలిని 'పైరు గాలి' అంటారు. ఇది పంటకు ఎంతో మేలు చేస్తుందని రైతుల నమ్మకం. అనంతపురం మాండలికంలో "పైరుగాలి" అనేది కేవలం గాలిని మాత్రమే కాకుండా, ఒక అహ్లాదకరమైన అనుభూతిని మరియు కాలకాలాన్ని సూచించే పదం. పొలాల్లో పైరు (పంట) మీదుగా వీచే చల్లని, స్వచ్ఛమైన గాలిని "పైరుగాలి" అంటారు. అనంతపురం వంటి వర్షాభావ ప్రాంతాల్లో, సాయంత్రం వేళల్లో పొలాల నుండి వచ్చే ఈ చల్లని గాలి రైతులకు ఎంతో సేదతీరుస్తుంది.సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు "పొలం గట్టు మీద కూర్చుంటే పైరుగాలి భలే వస్తుంది" అని వాడుతుంటారు. ఈ పదం పంటలు బాగా పండినప్పుడు రైతుల మనసులోని సంతోషానికి కూడా ప్రతీక. పంట పచ్చగా ఉన్నప్పుడు వీచే గాలిని వారు ఒక వరంగా భావిస్తారు. అంతేగాకుండా ఎవరైనా పట్నం నుండి ఊరికి వచ్చినప్పుడు, అక్కడి కాలుష్యానికి భిన్నంగా ఉండే ఈ స్వచ్ఛమైన గాలిని మెచ్చుకుంటూ ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

**కారుగాలి :** ఎండాకాలంలో మధ్యాహ్నం పూట వీచే అత్యంత వేడి గాలి. దీనినే కొన్ని చోట్ల 'వడగాలి' అని కూడా అంటారు. అనంతపురం జిల్లాలో ఎండలు ఎక్కువ కాబట్టి, ఈ పదాన్ని తరచుగా వాడుతుంటారు.

**సుడిగాలి :** ఒకే చోట వృత్తాకారంలో తిరుగుతూ పైకి లేచే గాలి. పొలాల్లో ఎండుటాకులు, దుమ్మును పైకి లేపుతూ ఇది కనిపిస్తుంది. దీనిని గ్రామీణ ప్రాంతాల్లో 'దయ్యం గాలి' అని కూడా సరదాగా పిలుస్తుంటారు.

**కొండగాలి :** అనంతపురం జిల్లాలో కొండలు (ఉదాహరణకు పెనుకొండ, మడకశిర ప్రాంతాలు) ఎక్కువ. ఆ కొండల మీదుగా వీచే చాలా చల్లని గాలిని 'కొండగాలి' అంటారు. ఇది పైరుగాలి కంటే కూడా చల్లగా ఉంటుంది.

**తుంపర :** గాలితో పాటు వచ్చే అతి సన్నని వాన చినుకులు. "గాలికి వాన తుంపరలు ఇంట్లోకి పడుతున్నాయి" అని వాడుతుంటారు.

**మబ్బులు పట్టినాయి:** ఆకాశం మేఘావృతమై ఉన్నప్పుడు "ఆకాశం మబ్బులు పట్టింది" లేదా "మబ్బులు వేసింది" అని అంటారు.

**ఉరుము / మెరుపు:** ఉరుములను 'ఉరుము' అని, మెరుపులను 'మెరుపు' అని అంటారు. కానీ భారీ శబ్దంతో వచ్చే పిడుగును "పిడుగు పడటం" అని వ్యవహరిస్తారు.

**చినుకులు / వాన:** వర్షం పడటాన్ని "వాన కొడుతోంది" లేదా "వాన కురుస్తోంది" అంటారు. చిన్నపాటి వర్షాన్ని "చినుకులు" అని, అదే గాలితో కలిపి వస్తే "జల్లు" అని అంటారు.

**వాన మొఖం:** వర్షం పడే సూచనలు కనిపించినప్పుడు "వాన మొఖం చేసింది" అని అంటారు. ఒకవేళ వర్షం పడకుండా మొండికేస్తే "వాన మొఖం చాటేసింది" అంటారు.

**గాలివాన:** గాలితో కూడిన భారీ వర్షాన్ని గాలివాన అంటారు.

**వడగళ్ల వాన:** వాన చినుకులతో పాటు ఐస్ గడ్డలు (వడగళ్లు) పడితే దానిని వడగళ్ల వాన అని పిలుస్తారు.

**ఎండతీవ్రం:** ఎండ విపరీతంగా ఉన్నప్పుడు 'ఎండ తీవ్రంగా ఉంది' లేదా "ఎండ మండుతోంది" అని అంటారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed International Journal
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:5(1), May: 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

తీత్రం అనే పదం తీవ్రంగా మారడం అనేది భాషాశాస్త్రంలో వర్ణ పరిణామం లేదా వర్ణ మార్పులో భాగం. తెలుగు భాషా చరిత్రలో ఇటువంటి మార్పులు సహజంగా జరుగుతుంటాయి.

దీని పరిణామ క్రమాన్ని ఇలా అర్థం చేసుకోవచ్చు:

**వర్ణ పరిణామం (t v):** భాషాశాస్త్రంలో కొన్ని అక్షరాలు ఉచ్చారణ సౌలభ్యం కోసం కాలక్రమేణా ఇతర అక్షరాలుగా మారుతుంటాయి. 'తీత్రం'లోని 'త' (త కారం) ఉచ్చారణలో ఒత్తిడి తగ్గడం వల్ల లేదా ధ్వని ప్రవాహంలో మార్పుల వల్ల 'వ' (వ కారం)గా పరిణామం చెందింది.

**సంస్కృత ప్రభావం:** 'తీవ్రం' (Tivra) అనేది సంస్కృత మూలం కలిగిన పదం. ప్రాకృత లేదా దేశ్య ప్రభావం ఉన్నప్పుడు 'తీత్రం' వంటి రూపాలు వాడుకలో ఉండవచ్చు. కానీ గ్రాంథిక లేదా ప్రామాణిక భాషా సంస్కరణల్లో భాగంగా అది 'తీవ్రం'గా స్థిరపడింది.

